# APTET SA

## Previous Year Paper
### (Telugu)
### 28 Dec, 2018

# TET cum TRT – 2018

## SA - TELUGU

1. According to this article of the constitution, Hindi in Devanagari Script shall be the official language of the union

   రాజ్యాంగం నందలి ఈ ఆర్టికల్ ప్రకారం దేవనాగరి లిపిలోనున్న హిందీ భాష అధికార భాషగా ఉంటుంది.

   1. Article 343 (1)
   2. Article 356 (1)
   3. Article 360 (1)
   4. Article 360 (1)

2. "Poverty and Un-British Rule in India" was written by

   1. Nethaji Subash Chandra Bose
   2. Pandit Madan Mohan Malavya
   3. Mahadev Govind Ranade
   4. Dadabai Naoroji

   'పావర్టీ అండ్ అన్ బ్రిటీష్ రూల్ ఇన్ ఇండియా' గ్రంథ రచయిత

   1. నేతాజీ సుభాష్ చంద్రబోస్
   2. పండిత మదన్ మోహన్ మాలవ్య
   3. మహదేవ్ గోవింద రెనడే
   4. దాదాభాయ్ నౌరోజి

3. Golden Fibre Revolution refers to the production of

1. Nylon
2. Cotton
3. Jute
4. Rayon

గోల్డెన్ ఫైబర్ రివల్యూషన్ ఈ ఉత్పత్తికి సంబంధించినది.

1. నైలాన్
2. నూలు
3. జూట్
4. రేయాన్

4. PM Narendra Modi inaugurated this state’s first airport recently

1. Sikkim
2. Meghalaya
3. Manipur
4. Odisha

ఈ రాష్ట్రానికి చెందిన మొట్టమొదటి విమానాశ్రయం ఇటీవల భారత ప్రధానమంత్రి గారిచే ప్రారంభించబడినది

1. సిక్కిం
2. మేఘాలయ
3. మణిపూర్
4. ఒడిషా

5. World Science Day for Peace and Development is observed on

1. 1 November
2. 10 November
3. 15 November
4. 21 November

శాంతి మరియు అభివృద్ధి కొరకు ప్రపంచ సైన్స్ దినము జరిపే రోజు

1. నవంబరు 1
2. నవంబరు 10
3. నవంబరు 15
4. నవంబరు 21

6. The Last 'Nanda' Ruler was

1. Maha Padmananda
2. Ugrasena
3. Chandragupta
4. Dhanananda

చివరి 'నంద' పాలకడు

1. మహా పద్మనంద
2. ఉగ్రసేన
3. చంద్రగుప్త
4. ధననంద

7. Wildlife Institute of India is located at

1. Dehradun
2. New Delhi
3. Hyderabad
4. Chennai

ఇండియాలో వన్యమృగ కేంద్రం ఇచ్చట కలదు.

1. డెహ్రాడూన్
2. న్యూఢిల్లీ
3. హైదరాబాద్
4. చెన్నై

8. 14th SAARC Summit was held in

1. Katmandu
2. Srilanka
3. New Delhi
4. Chennai

14వ సార్క్ (SAARC) సమావేశము ఇక్కడ జరిగింది.

1. కాట్మండ్
2. శ్రీలంక
3. న్యూఢిల్లీ
4. చెన్నై

9. The Education and Arts Minister in 'the Interim Cabinet 1946' was

1. Asaf Ali
2. Jagjivan Ram
3. Rajagopalachari
4. Dr. Rajendra Prasad

'1946 తాత్కాలిక మంత్రివర్గం'లో విద్యా మరియు కళల శాఖ మంత్రిగా పనిచేసిన వారు

1. అసఫ్ అలి
2. జగజ్జీవన్ రామ్
3. రాజగోపాలాచారి
4. డా।। రాజేంద్రప్రసాద్

10. Rs. 500 and Rs. 1000 currency demonetization was declared by the Indian Government

1. 4th November 2016
2. 8th November 2016
3. 6th November 2016
4. 22nd November 2016

భారతప్రభుత్వం రూ।। 500 మరియు రూ।।1000 నోట్ల రద్దును ప్రకటించిన తేదీ

1. నవంబరు 4, 2016
2. నవంబరు 8, 2016
3. నవంబరు 6, 2016
4. నవంబరు 22, 2016

11. The normal temperature of a human body is

మానవుని శరీర సాధారణ ఉష్ణోగ్రత

1. 37°F
2. 48°F
3. 98.4°F
4. 52°F

12. Blue Vitriol is the common name of

1. Copper Sulphate
2. Potassium Nitrate
3. Magnesium Hydroxide
4. Ammonium Sulphate

బ్లూ విట్రియోల్ అనేది దీని యొక్క సాధారణ నామము.

1. కాపర్ సల్ఫేట్
2. పొటాషియం నైట్రేట్
3. మెగ్నీషియం హైడ్రాక్సైడ్
4. అమ్మోనియం సల్ఫేట్

13. Nethaji Subash National Institute of Sports is located at

1. Panaji
2. Patiala
3. Patna
4. Mumbai

నేతాజీ సుభాష్ క్రీడా సంస్థ ఇచ్చట కలదు.

1. పానాజి
2. పటియాల
3. పాట్నా
4. ముంబై

14. The headquarters of World Trade Organisation is at,

1. Geneva
2. New York
3. Paris
4. Brazil

ప్రపంచ వాణిజ్య సంస్థ ముఖ్య కార్యాలయము ఇచ్చటగలదు

1. జెనీవా
2. న్యూ యార్క్
3. పారిస్
4. బ్రెజిల్

15. ‘War and Peace’ was written by

1. John Milton
2. Shakespeare
3. Oscar Wilde
4. Leo Tolstoy

‘వార్ అండ్ పీస్’ గ్రంథ కర్త

1. జాన్‌మిల్టన్
2. షేక్స్‌పియర్
3. ఆస్కార్ వైల్డ్
4. లియో టాల్‌స్టాయ్

16. UN Secretary General at present

1. Antonio Gueterres
2. Trig Ve Lie
3. Kofi Annan
4. Ban Ki Moon

ప్రస్తుత యుఎన్ సెక్రటరీ జనరల్

1. ఆంటోనియో గూటరెస్
2. ట్రిగ్ విలై
3. కోఫి అన్నన్
4. బాన్ కి మూన్

17. The word ‘mib lick’ is used in this game

1. Cricket
2. Football
3. Golf
4. Tennis

‘మిబ్ లిక్’ అనే పదం ఈ ఆటలో వాడతారు.

1. క్రికెట్
2. ఫుట్‌బాల్
3. గోల్ఫ్
4. టెన్నిస్

18. The National Song, ‘Vandemataram’ was written by

1. Mohamad Iqbal
2. Rabindranath Tagore
3. Subramanya Bharathi
4. Bankim Chandra Chatterjee

‘వందేమాతరం’ జాతీయ గేయ రచయిత

1. మహమ్మద్ ఇగ్బాల్
2. రబీంద్రనాద్ ఠాగోర్
3. సుబ్రమణ్య భారతి
4. బంకించంద్ర ఛటర్జీ

19. Ramon Magsaysay Award was given to TM Krishna in the year

టియమ్ కృష్ణకు రామన్ మెగసెసే అవార్డు ఇవ్వబడిన సంవత్సరము

1. 2018
2. 2016
3. 2017
4. 2015

20. Central Food Technological Research Institute is at

1. Mysore
2. Bengaluru
3. Hyderabad
4. Chennai

కేంద్ర ఆహార సాంకేతిక పరిశోధనా సంస్థ ఇచ్చట కలదు.

1. మైసూర్
2. బెంగుళూరు
3. హైదరాబాదు
4. చెన్నై

21. “Number of external examinations should be reduced. Only one public examination at the end of secondary school stage should be held”. Commission / committee recommended this is

1. Secondary Education Commission 1952-53
2. Dr. Tara Chand Committee 1948
3. University Education Commission 1948
4. Indian Education Commission 1964-66

“బాహ్య పరీక్షల సంఖ్య తగ్గించాలి. మాధ్యమిక పాఠశాల ముగింపు దశలో ఒకే ఒక పబ్లిక్ పరీక్ష మాత్రమే నిర్వహించాలి” అనే విషయాన్ని సిఫారసు చేసిన కమిషన్ / కమిటి

1. మాధ్యమిక విద్యాకమీషన్ 1952–53
2. డా॥ తారాచంద్ కమిటీ 1948
3. యూనివర్సిటీ విద్యా కమీషన్ 1948
4. భారతీయ విద్యా కమీషన్ 1964–66

22. This commission recommended Guidance and counselling should be made an integral part of education

1. Secondary Education Commission 1952-53
2. Dr. Tara Chand Committee 1948
3. University Education Commission 1948
4. Indian Education Commission 1964-66

ఈ కమిషన్ మార్గదర్శకత్వం మరియు మంత్రణం (గైడెన్స్ & కౌన్సిలింగ్)ను విద్యలో ఒక అంతర్గత భాగం చేయాలని సిఫార్స్ చేసింది.

1. మాధ్యమిక విద్యా కమీషన్ 1952–53
2. డా॥ తారాచంద్ కమిటీ 1948
3. యూనివర్సిటీ విద్యా కమీషన్ 1948
4. భారతీయ విద్యా కమీషన్ 1964–66

23. This is a national agency of Teacher Education

1. Summer Institute of Education (SIE)
2. College of Teacher Education(CTE)
3. Centre of Advanced Studies of Education(CASE)
4. Continuing Teacher Education Centre (CTEC)

ఈ క్రింది వానిలో ఉపాధ్యాయ విద్యకు సంబంధించిన జాతీయ స్థాయి సంస్థ (ఏజెన్సీ)

1. సమ్మర్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ ఎడ్యుకేషన్ (SIE)
2. కాలేజీ ఆఫ్ టీచర్ ఎడ్యుకేషన్ (CTE)
3. సెంటర్ ఆఫ్ అడ్వాన్స్డ్ స్టడీస్ ఆఫ్ ఎడ్యుకేషన్ (CASE)
4. కంటిన్యూయింగ్ టీచర్ ఎడ్యుకేషన్ సెంటర్ (CTEC)

24. A teacher should be a symbol of eternal values. Which of these is not among the eternal values

1. Truth
2. goodness
3. love
4. kindness

"ఉపాధ్యాయుడు శాశ్వత విలువలకు చిహ్నంగా ఉండాలి". ఈ క్రింది వానిలో శాశ్వత విలువ కానిది

1. సత్యం
2. మంచితనం
3. ప్రేమ
4. దయ

25. Andhra Pradesh Primary Education Project implemented from

1. April 1983
2. April 1985
3. April 1991
4. April 1989

ఆంధ్రప్రదేశ్ ప్రాథమిక విద్యా ప్రాజెక్టు ఈ తేదీ నుండి అమలు చేయబడినది

1. ఏప్రిల్ 1983
2. ఏప్రిల్ 1985
3. ఏప్రిల్ 1991
4. ఏప్రిల్ 1989

26. This is not among the objectives of Sarva Shiksha Abhiyan?

1. All children shall be in School, Education Guarantee Centres, Alternate Schools, "Back to School Camp" by 2003.
2. All children shall complete five years of primary schooling by 2007
3. Universal retention by 2010
4. Bridge all gender and social category gaps at secondary stage by 2007 and at higher education level by 2010.

ఈ క్రింది వానిలో "సర్వశిక్షా అభియాన్" లక్ష్యం కానిది

1. 2003 సంవత్సరం నాటికి బాలలందరూ పాఠశాలలో, ఎడ్యుకేషన్ గ్యారంటీ సెంటర్లలో, ప్రత్యామ్నాయ పాఠశాలలో, 'బ్యాక్ టు స్కూల్ క్యాంప్' లో ఉండాలి
2. 2007 సంవత్సరం నాటికి బాలలందరూ 5 సం॥ల ప్రాథమిక విద్యను పూర్తి చేసి ఉండాలి.
3. 2010 సంవత్సరం నాటికి సార్వత్రిక నిలుపుదల (retention)
4. లింగ మరియు సామాజిక వర్గాల మధ్య గల వ్యత్యాసాన్ని మాధ్యమిక స్థాయిలో 2007, నాటికి ఉన్నత విద్యా స్థాయిలో 2010 నాటికి పూరించాలి.

27. The Right to Information Act states:

1. Every citizen has right to inform others.
2. Every citizen has freedom of speech and expression.
3. Every criminal has right to question court.
4. Every citizen is free to access information about other citizens on any matter.

సమాచార హక్కు చట్టం ఈ విధంగా సూచిస్తుంది.

1. ప్రతి పౌరునికి ఇతరులకు సమాచారాన్ని తెలియజేసే హక్కు ఉంది.
2. ప్రతీ పౌరునికి మాట్లాడే మరియు వ్యక్తీకరణ స్వేచ్ఛ ఉంటుంది.
3. ప్రతీ అపరాధికి న్యాయస్థానాన్ని ప్రశ్నించే హక్కు ఉంటుంది.
4. ప్రతీ పౌరునికి ఇతరుల ఏ విషయంలోనైనా సమాచారాన్ని పొందే హక్కు ఉంటుంది.

28. Complete the sentence in the context of RTE Act -2009 'No child shall be denied admission in a school for lack of this proof'.

1. Identity proof
2. Age proof
3. Admission fee card
4. Previous year Progress report Card

విద్యాహక్కు చట్టం ప్రకారం ఈ పత్రం లేనిచో పాఠశాలలో ఏ విద్యార్థికీ ప్రవేశము నిరాకరింపబడరాదు.

1. గుర్తింపు పత్రం
2. వయసు నిర్ధారణ పత్రం
3. ప్రవేశ రుసుము పత్రం
4. గత సంవత్సర ప్రొగ్రెస్ రిపోర్ట్ కార్డ్

29. The number of National Focus Groups were set up to review the NCFSE-2000

పాఠశాల విద్యకోసం జాతీయ విద్యా ప్రణాళిక చట్రం 2000 (NCFSE-2000) సమీక్షించుటకు ఏర్పాటు చేయబడిన జాతీయ ఫోకస్ గ్రూప్‌ల సంఖ్య

1. 23
2. 31
3. 25
4. 21

30. Identify the correct pair

1. Challenges in Education a Policy per Public – NPE 1986
2. Education and National Development Acharya Ramamurthy Committee
3. Learning without burden – Kothari Commission
4. Towards an enlightened Society – Yashpal Committee

క్రింది వానిలో సరైన జతను ఎంపిక చేయండి.

1. విద్యలో సవాళ్ళు ఒక విధాన దృక్పథం – NPE 1986
2. విద్య జాతీయ అభివృద్ధి – ఆచార్య రామమూర్తి కమిటి
3. భారంలేని విద్య – కొఠారి కమిషన్
4. జ్ఞానవంతమయిన మానవ సమాజం కోసం – యస్‌పాల్ కమిటీ

31. The process of changing behaviour to fit changing circumstances is

1. Adjustment
2. Adaptation
3. Algorithm
4. Aptitude

మారుతున్న పరిస్థితులకు అనుగుణంగా ప్రవర్తనలో వచ్చే మార్పు

1. సర్దుబాటు
2. అనుగుణ్యత
3. ఆల్గోరితం
4. సహజసామర్థ్యం

32. A teacher trying to find out the ways in which children differ in her class is

1. Intra individual differences
2. Informational social influence
3. Inference
4. Inter individual differences

ఒక ఉపాధ్యాయురాలు తన తరగతిలో పిల్లలు విభిన్నంగా ఉండటానికి కారణాలు కనుగొనటానికి ప్రయత్నించింది, అది

1. వ్యక్తింతర్గత బేధాలు
2. జ్ఞానాత్మక సాంఘిక ప్రభావం
3. అనుమితం
4. వ్యక్త్యంతర బేధాలు

33. A relatively permanent change in immediate or potential behaviour that results from experience is

1. Level of aspiration
2. Learning
3. Locus of control
4. Long term memory

తక్షణం పోలికతో వచ్చే శాశ్వతమార్పు లేదా అనుభవం ఫలితంగా వచ్చే శక్తివంతమైన ప్రవర్తన

1. కాంక్షాస్థాయి
2. అభ్యసనం
3. నియంత్రణప్రాంతం
4. దీర్ఘకాలికస్మృతి

34. A new and unique way of doing something is

1. Creativity
2. Convergent thinking
3. Intelligence
4. Incubation

ఏదైనా ఒక పనిని కొత్తగా, విభిన్నంగా చేయటం

1. సృజనాత్మకత
2. ఏకాభిముఖ ఆలోచన
3. ప్రజ్ఞ
4. గుప్తస్థితి

35. Stimuli that helps to locate information in long term memory is

1. Decay
2. Retrieval cues
3. Storage
4. Elaborative rehearsal

దీర్ఘకాలిక స్మృతిలో సమాచారాన్ని గుర్తించటానికి సహాయపడే ఉద్దీపన

1. క్షయం
2. జ్ఞప్తికి తెచ్చుకొను సంజ్ఞలు
3. భద్రపరచుట
4. విస్తృత అభ్యాసం

36. Terman used both individual and group tests of intelligence to identify this category of children

1. Average children
2. Learning disabled children
3. Gifted children
4. Slow learners

ఈరకానికి చెందిన బాలలను గుర్తించడానికి టెర్మన్ వ్యక్తిగత మరియు సామూహిక పరీక్షలు వినియోగించారు

1. సగటు బాలలు
2. అభ్యసనవైకల్యం గల బాలలు
3. వరదత్తులు
4. మంద అభ్యాసకులు

37. The unique patterning of behaviour and mental processes that characterizes an individual is

1. Learning
2. Intelligence
3. Attitude
4. Personality

ఒక వ్యక్తి లక్షణాలను ప్రవర్తనా రీతి మరియు మానసిక ప్రక్రియల ద్వారా తెలియచేసేది.

1. అభ్యసనం
2. ప్రజ్ఞ
3. వైఖరి
4. మూర్తిమత్వము

38. The portion of mind which is largely conscious and reality oriented is

1. Super ego
2. Ego
3. Id
4. Consensus

ఎక్కువ స్పృహలో మరియు వాస్తవికతలో ఉండే మనస్సు భాగం

1. అధ్యహం
2. అహం
3. అచిత్తు
4. ఏకాభిప్రాయం

39. The tendency of the body to maintain its internal equilibrium is

1. Hypnosis
2. Heuristics
3. Homeostasis
4. Hallucination

దేహం యొక్క అంతర్గత సమతుల్యతను పాటించుటే

1. వశీకరణం
2. హ్యూరిస్టిక్కులు
3. సమతాస్థితి
4. భ్రాంతి

40. The physical, environmental and social causes of the stress state are termed

1. Stressors
2. Stimuli
3. Sensation
4. Signifier

ఒత్తిడి స్థితికి కారణాలైన శారీరక, పరిసర మరియు సామాజిక అంశాలు

1. ఒత్తిళ్ళు
2. ఉద్దీపన
3. స్పర్శ
4. ప్రాధాన్యుడు

# CONTENT

41. ‘అతడు – ఆమె’ అను రచన ఒక

    1. ఆత్మకథ
    2. జీవిత చరిత్ర
    3. నవల
    4. కథాసంపుటి

42. కింది వానిలో కవులు వారి బిరుదులు గుర్తించండి.

| | | | |
|---|---|---|---|
| (అ) | గౌరన | (య) | సరస్వతీపుత్ర |
| (ఆ) | అయ్యలరాజు రామభద్రుడు | (ర) | అవధాన పంచానన |
| (ఇ) | పుట్టపర్తి నారాయణాచార్యులు | (ల) | సరస సాహిత్య విచక్షణుడు |
| (ఈ) | గడియారం వేంకటశేషశాస్త్రి | (వ) | ప్రతివాది మదగజ పంచానన |

    1. అ–ర; ఆ–ల; ఇ–య; ఈ–వ
    2. అ–ల; ఆ–య; ఇ–ర; ఈ–వ
    3. అ–వ; ఆ–య; ఇ–ర; ఈ–ల
    4. అ–ల; ఆ–వ; ఇ–య; ఈ–ర

43. ఉద్వృత్తి – అర్థం

    1. గర్వం
    2. అసూయ
    3. మాత్సర్యము
    4. ఈర్ష్య

44. 'అత్యానందం' – ఈ పద్యాన్ని విడదీసిన రూపం – సంధి

1. అత్య + ఆనందం = అకారసంధి

2. అతి + ఆనందం = యణాదేశసంది

3. అతి + ఆనందం = సవర్ణదీర్ఘసంధి

4. అతి + ఆనందం = ఇకారసంధి

45. 'వే వెలుగు' – అను సమాసం

1. విశేషణ పూర్వపద కర్మధారయ సమాసం

2. షష్ఠీ తత్పురుష సమాసం

3. పంచమీ తత్పురుష సమాసం

4. బహువ్రీహి సమాసం

46. 'అక్షర సత్యం' అనుమాట

1. రూపకాలంకారం – అవధారణా పూర్వపద కర్మధారయ సమాసం

2. రూపకాలంకారం – సంభావనా పూర్వపద కర్మధారయ సమాసం

3. ఉపమాలంకారం – రూపక సమాసం

4. రూపకాలంకారం – ఉపమాన పూర్వపద కర్మధారయ సమాసం

47. మత్తేభం పద్యంలో వచ్చే మొత్తం గురువుల సంఖ్య

1. 28

2. 32

3. 36

4. 48

48. ‘ఒంటెత్తు పోకడ’ అనే జాతీయానికి నేపథ్యమైన అంశం

1. ఒంటెద్దుబండి
2. ఒంటె
3. నడిచే విధానం
4. చదరంగం

49. ‘సృజనాత్మకత’ అను విద్యాప్రమాణానికి చెందిన ప్రశ్నను గుర్తించండి.

1. పాఠానికి అనుగుణంగా నినాదాలు రాయడం.
2. పేరా చదివి ఇచ్చిన ప్రశ్నలకు జవాబులు రాయడం.
3. పాఠం సారాంశాన్ని సొంత మాటల్లో రాయడం
4. పద్యాన్ని పూరించి భావం రాయడం

50. “కలమూ, కుంచె కాలిలో గజ్జె కూడా కట్టి ఒడలిని జల్లుమనిపించగలవాడాయన” ఈ మాటలు విద్వాన్ విశ్వం వీరినుద్దేశించి అన్నాడు.

1. త్రిపురనేని గోపీచంద్
2. కుందుర్తి ఆంజనేయులు
3. అడవి బాపిరాజు
4. కందుకూరి వీరేశలింగం

51. విషమాక్షరములు ప్రాస స్థానంలో ఉంటే ఆ ప్రాసము

1. ఋప్రాసము
2. ప్రాసయతిప్రాసము
3. దుష్కరప్రాసము
4. ఖండా ఖండ ప్రాసము

52. “వీర రక్తపు ధార
వారబోసిన సీమ
పలనాడు నీదెరా
వెలనాడు నీదెరా” .... ఈ పంక్తులు గల గేయ పాఠం

1. నగరంలో వాన
2. కపాలమోక్షం
3. సముద్రం నాపేరు
4. చెయ్యెత్తి జైకొట్టు తెలుగోడా

53. ‘ఒలయు’ అను మాటకు పర్యాయపదాలు

1. వ్యాపించు, ప్రసరించు
2. కటువు, కారము
3. తారుమారు, అస్తవ్యస్తం
4. ఓటమి, వత్తు

54. ‘ఆటోపము’ అను మాటకు నానార్థాలు

1. దెబ్బ, ధ్వని
2. గతి, సంభ్రమము
3. ఆడంబరము, నింద
4. ఆడంబరము, సంభ్రమము

55. ‘అపారమైన తీరం గలది’ – అను వ్యుత్పత్తినిచ్చే పదం

1. పారావారం
2. నీరావారం
3. వనవారం
4. ధరావరం

56. సమాజంలోని ఆర్థిక దోపిడీ స్వభావాన్ని తెలియజేసే ఉద్దేశం గల పాఠం

1. అంపకం
2. ఎచ్చరిక
3. కుంకుడాకు
4. అఱ్రు కడిగిన ఎద్దు

57. ‘పరధనాపహరణము కంటె దిరియుట మంచిది’ అని తలపోసిన నీతిచంద్రికలోని పాత్ర

1. మంధరకం
2. చూడాకర్ణుడు
3. హిరణ్యకం
4. వీణాకర్ణుడు

58. 'నీరాకల్ మదిగోరు చంద్రు పొడుపున్ నీరాకరంబుంబలెన్' అని ఆకాంక్షించింది

1. సత్యభామ
2. తిన్నడు
3. నిగమశర్మ అక్క
4. అర్జునుడు

59. 'ఆదేశము' అనునది వ్యాకరణ పరిభాషలో

1. వర్ణాధిక్యము
2. వర్ణలోపం
3. గ్రామ్యము
4. స్థానాక్రమణము

60. 'ఆమంత్రణంబు' అనగా

1. సంబోధన
2. మంత్రంబులు
3. సంబంధబోధన
4. సుబోధన

61. ఛందస్సులో 'గురువు'కు సంకేతము

1. దీర్ఘవృత్తం
2. అర్ధచంద్రాకృతి
3. నిలువు గీత
4. అతివలయం

62. 'నవ యశోవసనంబు లవని కర్పించి య
చ్చెల్వ నల్లని వల్వ చించె ననగ' – ఈ పద్యపాదంలోని అలంకారం

1. శ్లేషాలంకారం
2. పర్యాయాలంకారం
3. ఉత్ప్రేక్షాలంకారం
4. ఉపమాలంకారం

63. కింది రెండు వరుసలలోని అంశాలను జత పర్చండి.

| మొదటి వరుస | రెండో వరుస |
|---|---|
| (అ) వచ్చి | (య) అప్యర్థం |
| (ఆ) వచ్చినా | (ర) శత్రర్థం |
| (ఇ) వస్తే | (ల) క్త్వార్థం |
| (ఈ) వస్తూ | (వ) చేదర్థం |

1. అ–య; ఆ–ర; ఇ–ల; ఈ–వ
2. అ–ల; ఆ–య; ఇ–వ; ఈ–ర
3. అ–ర; ఆ–య; ఇ–ల; ఈ–వ
4. అ–ల; ఆ–వ; ఇ–య; ఈ–ర

64. శ్రీకాళహస్తి మాహాత్మ్యములో లేని కథ

1. నత్కీరుని కథ
2. గుణనిధి కథ
3. కన్నప్ప కథ
4. వేశ్యావృత్తాంతం

65. ‘అరదము’ – అను మాటకు ప్రకృతి

1. అర్థము
2. అగ్రము
3. రిక్తము
4. రథము

66. పద్యాదినుండి పద్యాంతము వరకు, పద్యాంతం నుండి పద్యాది వరకు చదివినను ఒకే విధంగా ఉందు చిత్ర కవిత

1. పద్యభ్రమకం
2. పాదభ్రమకం
3. పాదగోపనం
4. పద్యగోపనం

67. హాస్యరస ప్రధానమైన రూపకము

1. భాణము
2. ప్రకరణము
3. ప్రహసనము
4. నాటకము

68. ‘ఏటికి ఎదురీదుతున్నట్లే జీవితం’. – ఈ మాటలు

1. ఊతకర్ర కథలో తండ్రివి
2. అంపకం కథలో తండ్రివి
3. కుంకుడాకు కథలో పారమ్మవి
4. కనువిప్పు నాటకంలో మల్లయ్యవి

69. విశేషణ, విశేష్యాలతో ఏర్పడు సమాసం

1. సమానాధికరణం
2. అవ్యయీభావం
3. వ్యధికరణం
4. బహుౖవ్రీహి

70. అమహన్న పుంసకముల కదంతములకు చివర చేరు ౖప్రత్యయం

1. డుజ్
2. ము
3. ండు
4. బు

71. "ఆధ్యాత్మిక బలంతో, ధార్మిక జీవనంతో నడిచిన మహాత్ముని మార్గం జాతికి క్షేమకరం" అనే సందేశాన్నిచ్చే పాఠం

1. ఆచారాలు సంస్కరణలు
2. ౖప్రబోధం
3. ఆకాంక్ష
4. కనువిప్పు

72. కందుకూరి వారు సంఘసంస్కరణలో భాగంగా ప్రారంభించిన కార్యక్రమాల్లో ఒకటి

1. 1879–నిస్తంత్రీ సేవలు
2. 1880–విధివంచితుల ఆశ్రమనిర్వహణ
3. 1881– మొదటి వితంతు వివాహం
4. 1882–విశ్వస్తుల ఆదరణ

73. "అతను పెన్నుతో పరీక్ష రాశాడు" ఈ వాక్యంలో 'తో' అనే ప్రత్యయం

1. సామర్థ్యార్థం
2. కరణార్థం
3. హేత్వర్థం
4. అధికరణార్థం

74. "ప్రతి పద్యమునందుఁ జమత్కృతి గలుగం జెప్పనేర్తువు" అని చేమకూర వేంకటకవిని ప్రశంసించినది.

1. విజయ రాఘవ నాయకుడు
2. రఘునాథ నాయకుడు
3. ప్రౌఢదేవరాయలు
4. శ్రీకృష్ణదేవరాయలు

75. చిఱుతొండనంబి కథ – శ్రీనాథుని ఈ కావ్యంలోనిది

1. శివరాత్రి మాహాత్మ్యము
2. కాశీఖండం
3. భీమఖండం
4. హరవిలాసం

76. "రాజుల్ మత్తులు వారిసేవనరక ప్రాయంబు" – అని వచించిన కవి

1. పోతన
2. క్షేత్రయ్య
3. అన్నమయ్య
4. ధూర్జటి

77. భరతుని దృష్టిలో కావ్యశరీరము

1. కథ
2. రసము
3. గుణము
4. రీతి

78. 'కవిసేన మేనిఫెస్టో' – రాసినవారు

1. పఠాభి రామారావు
2. శిష్ట్లా ఉమామహేశ్వరరావు
3. గుంటూరు శేషేంద్రశర్మ
4. చెరబండరాజు

79. ‘దయానిధి’ ప్రధానపాత్రగా గల నవల

1. హాహా హూహూ

2. చివరకు మిగిలేది

3. వేయిపడగలు

4. అసమర్థుని జీవయాత్ర

80. ‘మొగము’ అనుపదం ‘మోము’ అని మారడంలో కలిగిన ధ్వని మార్పు

1. లోపదీర్ఘత

2. స్వరభక్తి

3. వర్ణాగమం

4. సామ్యం

81. షష్ఠీ తత్పురుష సమాసంలో ఉకార, ఋకారములకు అచ్చుపరమైతే వచ్చే సంధి.

1. టుగాగమ

2. నుగాగమ

3. రుగాగమ

4. దుగాగమ

82. రెండు భిన్న వర్ణముల యొక్క కూడిక ఏకవర్ణముగా మారుటయే

1. అనునాసిక్యము

2. తాలవ్యీకరణం

3. వర్ణసమీకరణం

4. వర్ణవిభేదనము

83. నిషేధార్థకమగు నఞ్ శబ్దము క్రియతో అన్వయించకుండా సమాసములోని ఉత్తరపదంతో అన్వయించడాన్ని ఇలా అంటారు.

1. పర్యుదాసము

2. తపరకరణం

3. పంచాశాద్వర్ణం

4. పరావాక్కు

84. ప్రాచీన కాలమున నిందార్థమున వాడబడు పదములు నేడు గౌరవాపాదకమగుట

1. అర్థ సంకోచం

2. అర్థ వ్యాకోచం

3. అర్థ సౌమ్యత

4. లక్ష్యార్థసిద్ధి

85. నాచనసోముని 'ఉత్తర హరివంశము'ను అంకితము పొందినది

1. గణపతిదేవుడు

2. తిక్కన

3. బద్దభూపాలుడు

4. హరిహరనాథుడు

86. నృత్య సంగీత ప్రధానమైన దేశిరూపకం

1. యక్షగానం

2. ఈహామృగం

3. వ్యాయోగము

4. నాటకము

87. 'గండపెండియరము, దేవర, బేడ' అనునవి ఈ భాషాపదాలు

1. తమిళం
2. మరాఠీ
3. కన్నడం
4. మళయాళం

88. పురాణములు

1. శబ్ద ప్రధానములు, ప్రభుసమ్మితములు
2. అర్థ ప్రధానములు, మిత్రసమ్మితములు
3. యుక్తి ప్రధానములు, కాంతాసమ్మితములు
4. శబ్దప్రధానములు, మిత్రసమ్మితములు

89. భాషలో మాండలికమను విభజనకు ఆధారం

1. శిష్టులు మాట్లాడే వ్యవహారభాష
2. పండితులు మాట్లాడే గ్రాంథిక భాష
3. స్థిర వృత్తులను ఆశ్రయించి బతికే జానపదుల భాష
4. శిష్టోచ్చారణతో జానపదులు వాడే భాష

90. "శృంగారః" అనే పదానికి ప్రాకృత పదం

1. సింగారము
2. సింగారో
3. సింగార్
4. ఇంగారము

91. “ప్రీతి రేవ ప్రధానమ్” అని కావ్య ప్రయోజనాన్ని నిర్వచించినది

1. మమ్మటుడు
2. అభినవగుప్తుడు
3. దండి
4. భరతుడు

92. సత్యాలను గుర్తించండి.

(అ) జపాన్ భాష నుంచి తెలుగులోకి వచ్చిన సాహిత్య ప్రక్రియ హైకూ
(ఆ) హైకూలో నాలుగు పాదాలలో 17 మాత్రలు ఉంటాయి
(ఇ) జెన్ బౌద్ధ ప్రభావం హైకూలపై ఉంది
(ఈ) హైకూలో మూడు పంక్తులు మాత్రమే ఉంటాయి

1. అ, ఆ, ఇ
2. ఆ, ఇ, ఈ
3. ఇ, ఈ, ఆ
4. అ, ఇ, ఈ

93. మమ్మటుని దృష్టిలో కావ్యహేతువు

1. సంస్కార, అభ్యాసాదులు
2. కార్యకారణాభ్యాసాలు
3. ప్రతిభా వ్యుత్పత్త్యభ్యాసములు
4. ప్రజ్ఞ, లోకశాస్త్ర పరిశీలనాదులు

94. “గుణాలంకార యుక్తములైన శబ్దార్థములే కావ్యము” అన్నది

1. వామనుడు
2. భోజరాజు
3. కేశవమిశ్రుడు
4. జగన్నాథుడు

95. ‘గోంగూర’ కు ‘పుంటికూర’ అను వ్యవహారంగల మాండలికం

1. కళింగ మాండలికం
2. రాయలసీమ మాండలికం
3. ఉత్తర మాండలికం
4. కోస్తా మాండలికం

96. పద్యపాదాలను సరైన క్రమంలో అమర్చండి.

(అ) నటనంబున్ గబళించి, గర్భమున విన్యస్తంబుగావించి, యు

(ఆ) అటఁ గల్పించునభేద భావమును, ధర్మం బిందుఁ గారాడెడిన్

(ఇ) త్కటపుం బెబ్బులితోడ మేఁక నొఁక ప్రక్కన్ జేర్చి జోకొట్టి, యూ

(ఈ) ఇట నస్పృశ్యత సంచరించుటకు దావేలేదు, విశ్వంభరా

1. అ, ఇ, ఈ, అ
2. ఇ, అ, ఈ, ఆ
3. ఈ, ఇ, ఆ, అ
4. ఈ, అ, ఇ, ఆ

97. ‘నాయందలి కరుణ’ పదాన్ని విడదీయగా వచ్చిన రూపం

1. నా + అందు + కరుణ
2. నాయందున్ + కరుణ
3. నా యందు + అలి కరుణ
4. నా + ఎందున్ + కరుణ

98. “చెక్కనిస్తంభం చేతికందదు
చెయ్యని కుండ పొయ్యని నీళ్ళు
వెయ్యని సున్నం తియ్యంగా” – ఈ పొడుపుకు విడుపు

1. మేఘం
2. కొబ్బరినీళ్ళు
3. కుండ
4. ఉట్టి

99. “సర్గము, ప్రతిసర్గము, వంశము, మన్వంతరము, వంశానుచరితము” గల సాహిత్య ప్రక్రియ

1. పురాణం
2. ప్రబంధం
3. ఉదాహరణ
4. ఇతిహాసం

100. 'ఎంత కృషి చేసినా మనకు ఎంత ప్రాప్తమో అంతే లభిస్తుంది'
– అని సూచించే సామెత

1. పుట్టించినవాడు పూరిమేపుతాడా?

2. పిసరంత ఎరుక పిడికెడు ధనం

3. జొన్నపెరిగితే జాడు, వరి పెరిగితే వడ్లు

4. పుట్టెడాముదంలో పొర్లినా పుడిసెడే అంటుతుంది

101. నిత్య సమాసయతికి మరొకపేరు

1. అఖండయతి

2. పోలికవడి

3. నిత్యయతి

4. సరసయతి

102. విశ్వనాథుని కావ్య నిర్వచనం

1. నిర్దోష గుణాలంకార రసవంత వాక్యమ్

2. రమణీయార్థ ప్రతిపాదక శబ్దం కావ్యమ్

3. రసాలంకారయుక్త సుఖవిశేషసాధనమ్

4. వాక్యం రసాత్మకం కావ్యమ్

103. నెలతక్కువ వాడు. – ఇందలి సమాసం

1. తృతీయా తత్పురుషం
2. చతుర్థీ తత్పురుషం
3. పంచమీ తత్పురుషం
4. షష్ఠీ తత్పురుషం

104. విశ్వనాథ సత్యనారాయణగారి రచనలు, ప్రక్రియలతో జతపరచండి.

| | | | |
|---|---|---|---|
| (అ) | వేయి పగడలు | (య) | నాటకం |
| (ఆ) | మా స్వామి | (ర) | లక్షణగ్రంథం |
| (ఇ) | కావ్యానందం | (ల) | నవల |
| (ఈ) | నర్తనశాల | (వ) | శతకం |

1. అ–య; ఆ–ల; ఇ–ర; ఈ–వ
2. అ–ర; ఆ–య; ఇ–ల; ఈ–వ
3. అ–వ; ఆ–ర; ఇ–య; ఈ–ల
4. అ–ల; ఆ–వ; ఇ–ర; ఈ–య

105. "క్రిందు + కడుపు" అను పదాలను సంధిచేయగా వచ్చిన రూపం

1. క్రిందకడుపు
2. క్రీఁగడుపు
3. క్రింకడుపు
4. క్రిక్కడుపు

106. పీపా, మేస్త్రీ, ఇస్త్రీ అను పదాలు ఈ భాషకు చెందినవి

1. అరబిక్
2. పోర్చుగీసు
3. పర్షియన్
4. ఉర్దూ

107. 'అ, క, హ' అను అక్షరాలు

1. కంఠ్యాలు
2. తాలవ్యాలు
3. ఓష్ఠ్యాలు
4. దంత్యాలు

108. భారతీయ లక్షణ గ్రంథములలో మొట్టమొదటిది

1. ధ్వన్యాలోకం
2. నాట్యశాస్త్రం
3. రసగంగాధరం
4. కావ్యప్రకాశం

109. కింది వారిలో అనుభూతి వాద కవుల్లో పేర్కొనదగ్గవాడు

1. శ్రీరంగం శ్రీనివాసరావు
2. నిఖిలేశ్వర్
3. దేవరకొండ బాలగంగాధర తిలక్
4. త్రిపురనేని రామస్వామి చౌదరి

110. 'నావ' శబ్దానికి మూలపదం

1. నవ

2. నావి

3. నావికః

4. నౌ

111. 'కేశవ' అను మాటకు వ్యుత్పత్తి

1. ప్రళయకాలమున జనులను క్లేశించువాడు

2. భూమి కేశములుగా గలవాడు

3. కేశి అనే రాక్షసుని సంహరించినవాడు

4. కేశములందు నెమలిపింఛం ధరించినవాడు

112. "నిర్ఘాతము" అను మాటకు నానార్థాలు

1. వజ్రాయుధము, భంగము

2. పిడుగు, మెరుపు

3. పవి, వజ్రాయుధం

4. కులిశము, రవం

113. "సత్తు" అను పదానికి ప్రకృతి

1. శక్తి

2. సత్యము

3. సౌఖ్యము

4. సర్వస్వము

114. 'సత్యవాది' అను పత్రికను నడిపినది

1. కొడవటిగంటి కుటుంబరావు

2. చాగంటి సోమయాజులు

3. కందుకూరి వీరేశలింగం

4. మల్లాది సుబ్బమ్మ

**కింది గద్యాన్ని చదివి 115, 116, 117 ప్రశ్నలకు జవాబులు గుర్తించండి.**

రసభావ, రసాభావ, భావాభాసాదులు ప్రధానములుగాక యంగములుగా వర్ణింపబడుచో రసవదాద్యలంకారములగును. ఒక భావమునకు గాని రసమునకు గాని మరొక రసమంగమగుచో రసవదలంకారము. మరొక భావ మంగమగుచో ప్రేయోలంకారము. ఒక భావమునకు రసాభాసముకాని భావాభాసము కాని యంగము లగుచో ఊర్జస్వదలంకారము. రసమునకు భావశాంతి యంగముగా నుండుచో సమాహితాలంకారము. ఈ రసవదాద్యలంకారములు గుణీభూత వ్యంగ్య భేదమగు నపరాంగములోజేరును.

115. రసమునకు భావశాంతి అంగంగా ఉండు అలంకారం

1. రసవదాద్యలంకారం

2. రసవదలంకారం

3. సమాహితాలంకారం

4. ప్రేయోలంకారం

116. 'ఊర్జస్వదలంకారము' – సంధిపేరు

1. దుగాగమ సంధి

2. శ్చుత్వ సంధి

3. ష్టుత్వ సంధి

4. జశ్త్వ సంధి

117. రసవదలంకార లక్షణం

1. ఒక భావానికి రసాభాసము అంగమగుట
2. ఒక భావానికి రసాభాసము గాని భావాభాసముగాని అంగములగుట
3. ఒక భావమునకు కాని రసమునకుగాని మరో రసము అంగమగుట
4. ఒక భావానికి రసభావ, రసాభాస, భావాభాసాదులు అంగములగుట

**కింది పద్యాన్ని చదివి 118, 119, 120 ప్రశ్నలకు జవాబులు గుర్తించండి.**

జలపూరప్లవమాన మృణ్మయ మహీ సంరక్షణకై గారయీ
బలెముక్తామణి శుక్తి శంఖ నికురుంబం బెల్లఁ జూర్ణంబుగా
బలభిద్వజ్ర సదృఙ్ని జో పరిపరి భ్రామ్య న్మహా మందరా
చల సంఘృష్టిఘరట్టమైన కమఠస్వామి న్నినుంగొల్చెదన్

118. పై పద్యంలో విష్ణుమూర్తి యొక్క ఈ అవతారం వర్ణించబడింది

1. మత్స్యావతారం
2. కూర్మావతారం
3. వరాహావతారం
4. నృసింహావతారం

119. 'నికురుంబము' అర్థం

1. మట్టిముద్ద
2. కుముదపుష్పగుచ్ఛం
3. ముత్యపుచిప్ప
4. సమూహము

120. ‘మహా మందరాచలము’ అను మాటలోని సమాసము

1. అవధారణా పూర్వపద కర్మధారయ సమాసము

2. విశేషణోత్తర పద కర్మధారయ సమాసము

3. సప్తమీ తత్పురుష సమాసము

4. విశేషణ పూర్వపద కర్మధారయ సమాసము

## METHODOLOGY

121. 'అనేకమైన సంభాషణ అలవాట్లతో కూడిన ప్రత్యేకమైన సంక్లిష్ట వ్యవస్థే భాష' అని నిర్వచించిన భాషావేత్త

1. బ్లూం
2. హాకెట్
3. జాన్. పి. హ్యూగ్స్
4. సెపైర్

122. ఇప్పటికి ఉన్న భాషోత్పత్తి వాదాల్లో ఇది నవీన సిద్ధాంతం

1. క్రమపరిమణామ వికాసవాదం
2. ధాతువాదం
3. స్వభావవాదం
4. స్వతస్సిద్ధవాదం

123. అ ఆ ఉ ఊ ఒ ఓ ఔ లతో కూడిన చ, జ లు

1. దంత్యాలు
2. తాలవ్యాలు
3. ఓష్ఠ్యాలు
4. కంఠ్యాలు

124. భావావేశరంగాన్ని అభివృద్ధి చేయడంలో తోడ్పడేవి

1. సాంకేతిక ప్రయోజనాలు

2. ఉద్దీపన ప్రయోజనాలు

3. వ్యక్తిగత ప్రయోజనాలు

4. సామాజిక ప్రయోజనాలు

125. 'కోబారి' భాష ఈ భాషా కుటుంబానికి చెందినది.

1. సైనోటిబెటన్

2. ద్రవిడియన్

3. ఆర్యన్

4. ఆస్ట్రిక్

126. స్వాతంత్ర్యానికి ముందు మన దేశంలో అమలులో ఉండేదని భావించే భాషాసూత్రం

1. ఏక భాషాసూత్రం

2. ద్వి భాషాసూత్రం

3. త్రి భాషాసూత్రం

4. బహు భాషాసూత్రం

127. భాషాకౌశలాల్లో 'గ్రహణశీలాలు'

1. శ్రవణం, భాషణం
2. పఠనం, లేఖనం
3. శ్రవణం, పఠనం
4. భాషణం, లేఖనం

128. లేఖనంలో అన్ని అక్షరాలూ ఒకే పరిమాణంలో ఉండటం

1. రీతి
2. సమత
3. భంగిమ
4. స్పష్టత

129. తెలుగు వర్ణాలను ఆకృతిననుసరించి యూనిట్లుగా విభజించి బోధించే పద్ధతి.

1. సాక్షర పద్ధతి
2. రూపసాదృశ్య పద్ధతి
3. తరచుదనపు పద్ధతి
4. అక్షర పద్ధతి

130. ఒక విద్యార్థి 'నవ్వులాట' అనే పదాన్ని 'నవ్వుటాల' అని పలికాడు.
ఇది ఈ రకమైన ఉచ్చారణ దోషం

1. వర్ణాగమదోషం
2. అక్షరాలను దాటవేయడం
3. అనునాసికోచ్చారణ దోషం
4. వర్ణవ్యత్యయం

131. విద్యార్థి పుస్తకంలో అన్ని వాక్యాలు చదువక ఒక వాక్యం చదివి, తర్వాత కొన్ని వాక్యాలను వదలి, ఆ తర్వాత వాక్యాలను చదివి మొత్తం అర్ధాన్ని గ్రహిస్తాడు.
ఈ రకమైన పఠనాన్ని ఇలా అంటాము.

1. వేగవర్ధకపఠనం
2. జాగ్రత్పఠనం
3. మందపఠనం
4. మండూకప్లుతిపఠనం

132. ఉపాధ్యాయుడు విద్యార్థి వ్యాసాన్ని దిద్దేటప్పుడు 'X'అనే సంకేతాన్ని ఉపయోగించాడు. దీని భావం

1. అనావశ్యకం
2. అస్పష్టం
3. అక్షరవిన్యాస దోషం
4. అసాధారణం

133. విద్యాప్రణాళికలో విద్యార్థుల ప్రవర్తనల్లో ఆశిస్తున్న మార్పులు ఈ పరిధిలోకి వస్తాయి.

1. ఉత్పత్తిధ్యేయం
2. ప్రక్రియాధ్యేయం
3. ప్రాతిదేయం
4. విధేయం

134. జాతీయ విద్యావిధానం అధారంగా విషయ సంబంధ ప్రణాళికల (సిలబస్) తయారీకి మార్గదర్శక సూత్రాలు సూచించేది.

1. SCERT
2. NCERT
3. రాష్ట్ర ప్రభుత్వం
4. కేంద్ర ప్రభుత్వం

135. ప్రాతిపదిక విద్య ద్వారా దేశభాషల బోధన ఆవశ్యకతను నొక్కిచెప్పినది

1. డా॥ డి. ఎస్. కొఠారి
2. డా॥ సర్వేపల్లి రాధాకృష్ణన్
3. గాంధీజీ
4. మౌలానా అబుల్ కలాం అజాద్

136. అనుబంధ వాచకాలు ప్రోత్సహించేది

1. క్షుణ్ణపఠనం

2. ప్రకాశపఠనం

3. విస్తారపఠనం

4. ఉపాధ్యాయుని కృషి

137. భాషా వాచకాల్లో ప్రతి పాఠాన్ని పరిగణించు ప్రమాణం

1. రంగము

2. యూనిట్

3. సబ్‌యూనిట్

4. బోధనాంశము

138. పాఠశాలకు, సమాజానికి మధ్య సన్నిహిత సంబంధం ఏర్పరచేది

1. వార్షిక ప్రణాళిక

2. విషయ ప్రణాళిక

3. విద్యాప్రణాళిక

4. సంస్థాగత ప్రణాళిక

139. ఉపాధ్యాయుడు ప్రాథమిక విద్యార్థులచే జిగ్‌జాగ్ పుస్తకం తయారుచేయించాడు. ఇది ఒక

1. దైనందిన కార్యక్రమం
2. విశ్రాంతినిచ్చే కార్యక్రమం
3. పాఠ్యకార్యక్రమం
4. సహపాఠ్య కార్యక్రమం

140. జతపర్చడానికి ఉపయోగించే ఆట

1. బింగో
2. స్నాప్
3. తంబోలా
4. డిటెక్టివ్

141. పాఠశాల సారస్వత సంఘానికి కార్యదర్శిగా వ్యవహరించువారు

1. ప్రధానోపాధ్యాయుడు
2. భాషోపాధ్యాయుడు
3. తరగతి ఉపాధ్యాయుడు
4. ఎన్నుకోబడిన విద్యార్థి

142. భాషా ప్రయోగశాల బూత్‌లలో ఉన్న విద్యార్థులకు మాస్టర్ ట్రాక్‌లోని పాఠ్యాంశాలను వినిపించడానికి ఇవి ఉపయోగపడతాయి.

1. మానిటరింగ్ స్విచ్‌లు
2. ఇంటర్‌కమ్ స్విచ్‌లు
3. డిస్ట్రిబ్యూషన్ స్విచ్‌లు
4. ఆల్ కాల్ స్విచ్‌లు

143. కింది వానిలో ఉపాధ్యాయుడు సేకరించదగిన శ్రవ్య ఉపకరణం

1. మాట్లాడేబొమ్మ
2. ఛాయాచిత్రాలు
3. ఫిల్మ్‌స్ట్రిప్స్
4. వీడియో చిత్రాలు

144. భాషా ప్రయోగశాలలో మాస్టర్ టేపులు ప్లే చేయడానికి, విద్యార్థులతో నిరంతర సంబంధం మరియు నియంత్రణ కలిగి ఉండటానికి ఏర్పాట్లు ఉన్న దానిని ఇలా పిలుస్తారు.

1. కెరల్
2. కన్సోల్
3. రీట్రేసింగ్
4. నియంత్రణ గది

145. 'వ్యూహం భవిష్యత్తుని రూపుదిద్దేదిగా ఉండి, లభ్యమైన సాధనాలతో ఆశించిన గమ్యాలను సాధించడానికి చేసే మానవయత్నం' అన్న విద్యావేత్త

1. హెన్రీ మింట్‌బర్గ్

2. మాక్స్‌మెకఓన్

3. రిచర్డ్

4. రుమెల్ట్

146. జ్ఞాన నిర్మాణ రంగంలో విద్యార్థులు ప్రశ్నించడాన్ని, స్వంతంగా ఆలోచించడాన్ని ప్రోత్సహించేది

1. స్వేచ్ఛా ఉపగమం

2. స్వీయ ప్రతిస్పందన ఉపగమం

3. క్రియాశీల ఉపగమం

4. ఒప్పంద ఉపగమం

147. జ్ఞాన నిర్మాణవాదం, సామాజిక నిర్మాణవాదం వీరి తాత్విక భూమిక పైనే నిర్మితమయ్యాయి.

1. ప్లాటో

2. జాన్‌డ్యూయీ

3. బ్రూనర్

4. ఛామ్‌స్కీ

148. 'ప్రాజెక్టు పద్ధతి పాఠశాలలోకి ప్రవేశించిన ఒక జీవన విధానం' అన్న వ్యక్తి

1. కిల్ ప్యాట్రిక్
2. స్టీవెన్‌సన్
3. బల్లార్డ్
4. గలిక్

149. కింది వాటిలో కృత్యాధార బోధనలోని సోపానక్రమం

1. విషయ విశ్లేషణ, సాధించవలసిన సామర్థ్యాలు, బోధనాభ్యసన – సామగ్రి కృత్యాలు, ఉపాధ్యాయుడి అభిప్రాయాలు, మూల్యాంకనం
2. సాధించవలసిన సామర్థ్యాలు, విషయ విశ్లేషణ, కృత్యాలు, ఉపాధ్యాయుడి– అభిప్రాయాలు, బోధనాభ్యసన సామగ్రి, మూల్యాంకనం
3. విషయ విశ్లేషణ, కృత్యాలు, బోధనాభ్యసన సామగ్రి, సాధించవలసిన– సామర్థ్యాలు, మూల్యాంకనం, ఉపాధ్యాయుడి అభిప్రాయాలు
4. విషయ విశ్లేషణ, సాధించవలసిన సామర్థ్యాలు, కృత్యాలు, బోధనాభ్యసన సామగ్రి, మూల్యాంకనం, ఉపాధ్యాయుడి అభిప్రాయాలు.

150. బోధనలో కావ్య పరిచయం చేసేటప్పుడు 'సహితములైన శబ్దార్థాలు కావ్యాలు' అని పలికినవారు వీరని విద్యార్థులకు తెలియజేస్తావు.

1. మమ్మటుడు
2. భామహుడు
3. విశ్వనాథుడు
4. జగన్నాథ పండితరాయలు

151. పాఠ్యాంశ బోధలో భాగంగా తెలుగు సాహిత్యమున ప్రప్రథమంగా చిత్ర కవిత్వమును రచించిన వాడు ఈతడని పేర్కొంటావు.

1. నన్నయ
2. నన్నెచోడుడు
3. తిక్కన
4. ఎఱ్ఱన

152. తరగతి బోధనలో కవిత్వమున్నను సమగ్ర కావ్యములుగా పరిగణింపబడనివిగా వీనిని పేర్కొంటావు.

1. శతకములు
2. ప్రబంధములు
3. పురాణములు
4. ఇతిహాసములు

153. తరగతిగదిలో శ్లేషను వివరిస్తూ శ్లేషవైచిత్రికి వీరి కావ్యం పుట్టినిల్లు అని తెలియజేస్తావు.

1. శ్రీకృష్ణదేవరాయలు
2. రామరాజ భూషణుడు
3. పింగళి సూరన
4. అల్లసాని పెద్దన

154. ఆంధ్రమహాభారతంలో ఏకాశ్వాస పర్వాల సంఖ్య

1. 1

2. 2

3. 3

4. 4

155. మన దేశంలో నిరంతర సమగ్ర మూల్యాంకనాన్ని ప్రవేశపెట్టిన సంస్థ

1. NCERT

2. CBSE

3. SCERT

4. ICSE

156. విద్యార్థుల ఉపలబ్ది లోపాలను వీని ద్వారా తెలుసుకోవచ్చు.

1. ప్రాయోగిక పరీక్షలు

2. ఎనక్‌డోటల్ రికార్డులు

3. అభిరుచి పరీక్షలు

4. నిర్ధారణ మాపనులు

157. నిర్దేశిత విషయంలోని సామర్థ్యాలను విద్యార్థి పొందగలిగే విధంగా ఉండే ప్రామాణికత

1. ముఖ ప్రామాణికత

2. విషయ ప్రామాణికత

3. అనుభవాధార ప్రామాణికత

4. నిర్వహణ ప్రామాణికత

158. పద్యాల పోటీకి విద్యార్థులను ఆహ్వానిస్తూ ప్రకటన రాయండి.
– ఇది కింది భాషాసామర్థ్యానికి చెందిన ప్రశ్న

1. సృజనాత్మకత
2. ప్రశంస
3. ప్రాజెక్టు పని
4. పదజాలం

159. మనోవైజ్ఞానిక పరీక్షలకు చెందినవి

1. ప్రామాణిక పరీక్షా పత్రాలు
2. పాఠ్యవిషయ మూల్యాంకనా సాధనాలు
3. ప్రత్యేక పాఠ్యవిషయ సాధన పరీక్షాశ్రేణులు
4. సహజ సామర్థ్య పరీక్షలు

160. గేయకవిత్వం బోధించేటప్పుడు ఆధునిక కవిత్వంలో గేయ కవితా ప్రస్థానానికి ప్రవర్తకుడుగా వీరిని పేర్కొంటావు.

1. గురజాడ అప్పారావు
2. శ్రీశ్రీ
3. సి. నారాయణరెడ్డి
4. చింతామణి దీక్షితులు